క్లుప్తంగా

మలేరియా నివారణపై అవగాహన ర్యాలీ


గొండుపాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కె.కోటపాడు: గొండుపాలెంలో సోమవారం మలేరియా వ్యాప్తి, నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మలేరియా మాసోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ర్యాలీలో సీహెచ్‌వో సింహాచలం మాట్లాడుతూ దోమల వ్యాప్తి వల్ల మలేరియా, టైఫాయిడ్, వంటి జ్వరాలు ప్రబలుతాయని, వాటి నివారణకు ప్రజలు తగు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. హెల్త్ అసిస్టెంట్ డి.ఎస్.ఎన్.రాజు, ఏఎన్‌ఎం కుమారి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్పందన అర్జీలకు సత్వరమే పరిష్కారం

నర్సీపట్నం ఆర్డీవో జయరాం


అర్జీదారుల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఆర్డీవో జయరాం

నర్సీపట్నం: స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ఆర్డీవో హెచ్.వి.జయరాం అధికారులను ఆదేశించారు. స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. భూ సమస్యలు, ఇళ్ల స్థలాలు, పింఛన్లు, సదరం సర్టిఫికెట్లు, తదితర సమస్యలపై మొత్తం 16 అర్జీలు వచ్చాయి. స్పందన ఫిర్యాదులపై ప్రభుత్వం సీరియస్‌గా ఉన్నందున అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వీటిపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సమాచారం ఇవ్వాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అన్నాజీరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆర్వోఎఫ్‌ఆర్ పట్టాలు ఇవ్వాలని వినతి


తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న ఎంపీపీ లక్ష్మణమూర్తి, సర్పంచ్ రాజు, గిరిజనులు

నాతవరం: గిరిజనుల పోడు భూములకు ఆర్వోఎఫ్‌ఆర్ పట్టాలు ఇవ్వాలని ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, సుందరకోట సర్పంచ్ కొండపల్లి రాజు తహసీల్దార్ పి.కనకారావును సోమవారం కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కొంతమంది గిరిజనులకు అటవీ హక్కు పత్రాలు అందజేశారన్నారు. ఇంకా అర్హత ఉన్న వారంతా ఇటీవల సరుగుడు, సుందరకోట పంచాయతీల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గణేష్ దృష్టికి తీసుకెళ్లగా, న్యాయం చేస్తామన్నారని వివరించారు. తహసీల్దారు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి కలెక్టరుకు నివేదిస్తామని హామీ ఇచ్చారు.

అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు దరఖాస్తులు

మాడుగుల రూరల్: తాటిపర్తి పంచాయతీ శివారు గరికబంద అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మాడుగుల ఐసీడీఎస్ సీడీపీవో సిహెచ్. శ్రీదేవి సోమవారం తెలిపారు. పదో తరగతి పాసై, బీసీ- డీ కేటగిరీకి చెందిన మహిళలు ఈ నెల 12వ తేదీ లోపు తమ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

హోంగార్డు మృతికి సంతాపం


పెద్దబ్బాయి(ఫైల్)

నర్సీపట్నం: పట్టణ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డు పాంగి పెద్దబ్బాయి(42) మృతి చెందాడు. కొయ్యూరు మండలం బూదరాళ్లకు చెందిన అతడు 2005లో హోంగార్డుగా చేరాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న తను ఈ నెల 4న మధ్యాహ్నం వరకు ట్రాఫిక్ విధులు ముగించుకుని ఇంటికి వెళ్లాడు. అదే రోజు సాయంత్రం నిద్రలోనే చనిపోయాడు. టౌన్ సీఐ గణేష్, ఎస్సైలు గోవిందరావు, ధనుంజనాయుడు, ప్రసాద్ హోంగార్డు మృతదేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు.

మొక్కల పెంపకంతోనే మనుగడ

- ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్
- వాడవాడలా పర్యావరణ పరిరక్షణ దినోత్సవం


బుచ్చెయ్యపేట: వడ్డాది ప్రభుత్వ కాలేజీలో మొక్కలు నాటుతున్న జెడ్పీటీసీ రాంబాబు



నర్సీపట్నం: మొక్క నాటి మట్టివేస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం: పర్యావరణ పరిరక్షణకు మనమంతా మొక్కలను పెంచాలని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోషల్ ఫారెస్టు ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో రాజారావుతో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ ఇక్కడ ఆవరణలో బాదం, నేరేడు, కోమ వంటి జాతులు కలిగిన వెయ్యి మొక్కలతో ప్లాంటేషన్ ఏర్పాటు అభినందనీయమన్నారు. ఏఎంసీ చైర్మన్ చిటికెల భాస్కర్‌నాయుడు, మున్సిపల్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర, పార్టీ నాయకులు రుత్తల శ్రీనివాసరావు, చిటికెల అప్పలనాయుడు, పెట్ల భద్రాచలం, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.ఎస్.రాజు మాట్లాడుతూ ప్రకృతిని మనం కాపాడితే అది మనల్ని పాడుతుందన్నారు. కాలుష్య నివారణకు మొక్కలను విరివిగా పెంచాలన్నారు. ఎకో క్లబ్ కన్వీనర్ బి.తేజస్వి, ఎన్ఎస్ఎస్ యూనిట్ పీవో కృష్ణారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గొలుగొండ: ప్రతి గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అనకాపల్లి జిల్లా ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ పి. శ్రీనివాసరావు, నర్సీపట్నం ఏఎంసీ చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, కృష్ణదేవిపేట రేంజర్ వెంకట్రావు తెలిపారు. సోమవారం ఏఎల్‌పురంలోని అల్లూరి సీతారామరాజు పార్కులో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ అటవీశాఖ, అధికారులు, నాయకులు మొక్కలు నాటే కార్యక్రమంపై శ్రద్ధ వహించాలని కోరారు. కృష్ణదేవిపేట డిప్యూటీ రేంజర్ రాజేష్, గొలుగొండ అటవీ శాఖ సెక్షన్ అధికారి లక్ష్మణ్, ఎస్సీ సెల్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు, సర్పంచ్ లోచల సుజాత, ఎంపీటీసీ సభ్యుడు బుల్లిప్రసాద్ పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట: మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని జెడ్పీటీసీ దొండా రాంబాబు తెలిపారు. సోమవారం ఆయన వడ్డాది ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో మొక్కలు నాటారు. బుచ్చెయ్యపేటలో తన కార్యాలయం వద్ద ఎంపీడీవో సువర్ణరాజు, తహసీల్దార్ కార్యాలయం వద్ద హెచ్‌డీటీ మురళీ, ఎస్‌ఐ కుమారస్వామి, ఏపీవో మురళి, ఎంఈవో చంద్రశేఖర్, వెలుగు కార్యాలయం వద్ద ఏపీఎం బాలరాజు, కొమళ్లపూడిలో విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ మొక్కలు నాటారు.

రావికమతం: కొత్తకోట సర్కిల్ కార్యాలయంలోనూ, రావికమతం పోలీసు స్టేషన్ ఆవరణలో కొత్తకోట సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్ మొక్కలు నాటారు. రావికమతం, కొత్తకోట ఎస్‌ఐలు ఉమామహేశ్వరరావు, విభీషణరావు పాల్గొన్నారు. టి.అర్జాపురం హైస్కూల్ ఆవరణలో హెచ్‌ఎం కె.ఆర్.ఎస్.నాయుడు, క్లస్టర్ సీఆర్పీ జి.రామారావు పలు మొక్కలు నాటారు. దేశంలో నిర్లక్ష్యంగా చెట్లు నరికేస్తుండటం వల్ల 33 శాతానికి అడవుల విస్తీర్ణం తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

మాకవరపాలెం: తామరం సచివాలయ ప్రాంగణంలో వైస్ ఎంపీపీ రుత్తల లక్ష్మి, సర్పంచ్ గొంతిన చెల్లారత్నం మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతన్నారు. వైఎస్సార్‌సీపీ నేత హరిబాబు, కార్యదర్శి బాలదొర, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.


గొలుగొండ: ఏఎల్‌పురం(కృష్ణదేవిపేట)లో అల్లూరి పార్కులో మొక్కలు నాటుతున్న దృశ్యం


రావికమతం: కొత్తకోట సర్కిల్ కార్యాలయంలో మొక్కను నాటుతున్న సీఐ ఇలియాస్ మహమ్మద్

మాడుగుల రూరల్: స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మొక్కలు నాటారని సీడీపీవో సీహెచ్ శ్రీదేవి సోమవారం తెలిపారు. ఆయా కేంద్రాల్లో మొక్కలు నాటి గర్భిణులకు, బాలింతలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించామన్నారు.

కె.కోటపాడు: కింతాడ చెత్త నుంచి సంపద కేంద్రంలో సర్పంచ్ బండారు మొక్కలు నాటారు. వీటిని నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చునని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఉప సర్పంచ్ బి. ముత్యాలనాయుడు, ఎంపీటీసీ సభ్యుడు పల్లా రాజేశ్, పంచాయతీ కార్యదర్శి అనురాధ పాల్గొన్నారు.

పేదల పెన్నిధి సీఎం జగన్

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన డిప్యూటీ సీఎం బూడి


చెక్కు అందజేస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

మాడుగుల రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పెన్నిధి అని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఎం. కోడూరు గ్రామానికి చెందిన చింత శ్రీనివాసరావు అనారోగ్య సమస్యతో ఆస్పత్రిలో వైద్య సేవలు పొందాడు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్)కి దరఖాస్తు చేశాడు. ఈ నేపథ్యంలో రూ.3.50 లక్షలు మంజూరయ్యాయి. ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో సోమవారం రాత్రి దేవరాపల్లి మండలం తారువ క్యాంపు కార్యాలయంలో అతడి కుటుంబ సభ్యులకు డిప్యూటీ సీఎం అందజేశారు. ఎం. కోడూరు సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు, వైస్ ఎంపీపీ కొత్తపల్లి శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజేశ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పడాల అప్పలనాయుడు, పడాల అప్పలనర్సయ్య, చింతా వెంకటనారాయణమూర్తి, వి.వి. అగ్రహారం పీఏసీఎస్ అధ్యక్షుడు కోరుకొండ చెల్లంనాయుడు, మాజీ సర్పంచ్ సయ్యపురెడ్డి నారాయణరావు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన గోడ పత్రిక విడుదల

దేవరాపల్లి: ఎం. అలమండ ఈ నెల 10న జరిగే గణపతి సహిత సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయ, షిర్డీ సాయినాథ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన గోడ పత్రికను డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు విడుదల చేశారు. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తారువ క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆయన్ను కలిసి ఆహ్వానించారు. ఆలయ కమిటీ చైర్మన్ పోతల శంకరరావు, మాజీ సర్పంచ్ పోతల లక్ష్మి, సర్పంచ్, గవర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దాడి జగన్, పోతల నానాజీ, బొడ్డు రాధాకృష్ణ పాల్గొన్నారు.

వేడుకగా రాజగోపురాల కలశ స్థాపన మహోత్సవాలు

ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ప్రత్యేక పూజలు

చోడవరం: స్థానిక స్వయంభూ విఘ్నేశ్వర స్వామివారి ఆలయ నూతన రాజగోపురాలు ప్రారంభ కలశ స్థాపన మహోత్సవాలు ఆధ్యాత్మిక శోభతో వైభవంగా జరుగుతున్నాయి. రెండో రోజు సోమవారం జరిగిన పూజా కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు. ఇక్కడ ప్రత్యేక యాగశాలలో మహాలింగార్చన సూర్యనమస్కారాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పప్పల జయదేవ్, ట్రస్టు బోర్డు చైర్మన్ నున్న నాగేశ్వరరావు, దేవదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సత్యనారాయణమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

బుచ్చియ్యపేటకు రోలుగుంట తహసీల్దార్ బదిలీ

రోలుగుంట: స్థానిక తహసీల్దార్ కె.వెంకటేశ్వరరావు బుచ్చియ్యపేట మండలానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి జారీ చేసిన బదిలీ ఉత్తర్వులు తనకు అందాయని ఆయన సోమవారం తెలిపారు. ఇక్కడ 2022 జూలైలో చేరారు. అప్పటి నుంచి విమర్శలకు తావు లేకుండా ప్రజలకు సేవ లందించారు. భూసర్వే కార్యక్రమాన్ని రోలుగుంటలో విజయవంతంగా నిర్వహించారు.

వరి విత్తనాల కోసం రిజిస్ట్రేషన్లు ప్రారంభం


విత్తనాలకు కంప్యూటర్‌లో రిజిస్టర్ చేసుకుంటున్న రైతులు

చోడవరం రూరల్: ఖరీఫ్ సీజన్‌లో వరి సేద్యం చేయాలనుకునే రైతులకు తొలకరి వర్షాల నాటికి విత్తనాలను సిద్ధం చేసుకోవడానికి వీలుగా రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. ఖరీఫ్ విత్తన క్షేత్రాల సమయంలో ఎటువంటి కొరత ఏర్పడకుండా ఆర్బీకేల ద్వారా ఆయా రైతుల అవసరాలను ముందస్తుగా గుర్తించేందుకు నమోదు చేస్తున్నారు. ఇదే రీతిలో మండలంలో అన్ని ఆర్బీకేల్లో సోమవారం నుంచి వరి విత్తనాల రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. లక్ష్మీపురం ఆర్బీకేలో తొలిరోజు 150 మంది రైతులు నమోదు చేసుకున్నారు. ఆర్జీఎల్, డీపీటీ 5204, 2537 రకాల విత్తనాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని లక్ష్మీపురం గ్రామ వ్యవసాయ సహాయకుడు కోలా ఫణీంద్ర తెలిపారు.

మొక్కలు నాటాలి

మాకవరపాలెం: అందరూ మొక్కలు నాటాలని ఎంపీడీవో అరుణశ్రీ సూచించారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా గిడుతూరు సచివాలయ ప్రాంగణంలో సోమవారం ఆమె మొక్కలు నాటారు. ఈవోపీఆర్డీ సీతామహాలక్ష్మి, కార్యదర్శి రాజారావు పాల్గొన్నారు.

15వ ఆర్థిక సంఘం నిధులతో 22 బోర్లు ఏర్పాటు

ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి


మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మణమూర్తి, ఇన్‌చార్జి ఎంపీడీవో పార్థసారథి

నాతవరం: మండలంలో తాగునీటి ఎద్దడి నివారణలో భాగంగా 15వ ఆర్థిక సంఘం నిధులతో 22 బోర్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి అన్నారు. ఆయన సోమవారం మండల పరిషత్‌లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికంగా తాగునీటి సమస్య ఉన్న గ్రామాల్లో స్థానిక ఎంపీటీసీలు, సర్పంచ్‌ల అభీష్టం మేరకు ఇంతవరకు 10పైగా బోర్లు ఏర్పాటు చేశామన్నారు. మిగిలిన బోర్లు వేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఎమ్మెల్యే చొరవతో జగనన్న లేఅవుట్లలో ముందుగా బోర్లు ఏర్పాటు చేశామన్నారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తయితే కుళాయిలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇన్‌చార్జి ఎంపీడీవో పోలుపర్తి పార్థసారథి, జేఈలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి


అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

మాకవరపాలెం: అంబేడ్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో గిడుతూరులో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆయన సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. నూతనంగా నిర్మించిన లైబ్రరీని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు అంబేడ్కర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. జన చైతన్య మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రుత్తల శ్రీనివాసు, పార్టీ నేతలు భద్రాచలం, బొడ్డు గోవింద, చిటికెల రమణ, మూకల బాలకృష్ణ, విశాఖ డెయిరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ, విదసం జిల్లా కన్వీనర్ వెంకటరావు, డీహెచ్‌పీఎస్ నేత సత్యనారాయణ, బర్రి అప్పారావు, అంబేడ్కర్ యూత్ సభ్యుడు మట్ల అప్పారావు పాల్గొన్నారు.

మొక్కలను నాటిన సబ్ జడ్జి అరుణశ్రీ


మొక్క నాటుతున్న సబ్ జడ్జి

చోడవరం రూరల్: స్థానిక కోర్టుల సముదాయంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి సత్తి అరుణశ్రీ ఇక్కడ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు నాటి పచ్చదనం పెంపుతోపాటు పరిశుభ్రతను పాటించాలన్నారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.స్వర్ణ మాట్లాడుతూ మొక్కలను నాటి సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొర్లె కృష్ణవేణి, సీఐ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాజాంలో సమస్యలన్నీ పరిష్కరిస్తా

గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ


దళిత కాలనీలో నీటి ముంపు ప్రదేశాన్ని పరిశీలిస్తున్న విప్ ధర్మశ్రీ


లక్కవరంలో మహిళకు బ్రోచర్ అందిస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట: రాజాంలో ప్రజా సమస్యలన్నీ ప్రణాళిక పద్ధతిలో పరిష్కరిస్తానని విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఆయన సోమవారం ఆ గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా ఏమైనా లోపాలున్నాయా అని ఆరా తీశారు. ఈ క్రమంలో గ్రామంలో మంచినీటి సమస్య ఎక్కువగా ఉందని తాగునీరు అందించాలని మహిళలు కోరారు. వర్షాకాలంలో ఎస్సీ కాలనీ నీటి ముంపునకు గురవుతుందని, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని దళిత కాలనీ వాసులు విన్నవించారు. రామకోవెల వద్ద, ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ భవనాలు శిథిలమై కూలడానికి సిద్ధంగా ఉన్నాయని, వాటిని స్థానంలో కొత్తవి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. వీటిని పరిష్కరిస్తానని విప్ హామీ ఇచ్చారు. కోటి రూపాయలతో రాజాంలో ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు ఏర్పాటు చేస్తామన్నారు. జెడ్పీటీసీ దొండా రాంబాబు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కె. అచ్చింనాయుడు, వైస్ ఎంపీపీ గొంపా చినబాబు, సర్పంచ్ మరిసా నాని, ఎంపీటీసీ మరిసా నాగమణి, పెద రమణ, నాయకులు పుణ్యగిరి నాయుడు, కంఠంరెడ్డి నాగ అప్పారావు, కర్రి నాయుడుబాబు, ఆకుల నాగేశ్వరరావు, ఎంపీడీవో సువర్ణరాజు, జేఈలు ప్రభ, హరీష్ పాల్గొన్నారు.

చోడవరం: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా లక్కవరంలో కరణం ధర్మశ్రీ సోమవారం సాయంత్రం ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాలతో పింఛన్లు రాని వారికి త్వరలో మంజూరయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. స్థానిక సమస్యలను సర్పంచ్ కుమారుడు శీరంరెడ్డి వెంకటరమణ ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎంపీపీ గాడి కాసు, వైస్ ఎంపీపీలు బైన ఈశ్వరరావు, బుద్ధ గంగరాజు, ఎంపీటీసీలు మట్టా రాజునాయుడు, ఆకిరి లక్ష్మీపతి, వైస్ సర్పంచ్ బండారు నాయుడు, వార్డు మెంబరు శానాపతి శ్రీను పాల్గొన్నారు.

చినపాచిలలో 'గడపగడపకు' నేడు

రావికమతం: చినపాచిలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం 6 గంటలకు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో వెంకన్నబాబు సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో విప్ కరణం ధర్మశ్రీ పాల్గొంటారని తెలిపారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే గణేష్


జోగుంపేటలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణేష్

గొలుగొండ: పేదల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, ఇవి నేరుగా ప్రతీ లబ్ధిదారుకు చేరాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. సోమవారం జోగుంపేటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బీసీ కాలనీలో ప్రతీ ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి అందిన పథకాల గురించి వివరిస్తూ సమస్యలు సైతం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా సీఎం పాలన అందిస్తున్నారన్నారు. అవినీతికి తావులేకుండా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు నూరుశాతం అందుతున్నాయన్నారు. ప్రజలు మేలు కోరుకుంటున్న ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని కోరారు. గ్రామంలో రామాలయ నిర్మాణానికి నిధులు, గృహాలు కావాలని కోరడంతో వెంటనే వీటి మంజూరుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, వైస్ ఎంపీపీ జక్కు నాగమణి, ఎస్సీ సెల్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు లోచల సుజాత, సర్పంచ్ జువ్వల లక్ష్మి, చోద్యం సహకార బ్యాంక్ చైర్మన్ పెద్దిరాజు, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ, మండల సచివాలయ కన్వీనర్ల సంఘం అధ్యక్షుడు పాణీశాంతారామ్ పాల్గొన్నారు.

రాయితీపై మిశ్రమ దాణా పంపిణీ


అవగాహన కల్పిస్తున్న పశు వైద్యాధికారి నూకేశ్వరరావు

రోలుగుంట: పాడి రైతులకు 60 శాతం రాయితీపై సంపూర్ణ మిశ్రమ దాణా పంపిణీ చేస్తున్నామని పశు వైద్యాధికారి నూకేశ్వరరావు తెలిపారు. స్థానిక పశు వైద్య కేంద్రం ఆవరణలో సోమవారం పాడి రైతులకు ఆయన అవగాహన కల్పించారు. అనంతరం జానకీరాంపురం, కొండపాలెం, నిండుగొండ, రోలుగుంట, శరభవరం, తదితర గ్రామాల్లో ఆర్బీకేల్లో రైతు వాటా చెల్లించిన లబ్ధిదారులకు పశుదాణా పంపిణీ చేశారు. ముందుగా కిలో దాణాకు రూ.6 చెల్లించాలన్నారు.

సన్యాసమ్మతల్లి పండగ నేడు


సన్యాసమ్మ తల్లి ధ్వజస్తంభం ఊరేగింపు యాత్రలో భక్తులు

దేవరాపల్లి: స్థానిక గ్రామ దేవత సన్యాసమ్మ అమ్మవారి పండగను మంగళవారం వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. అమ్మవారి పండగను పురస్కరించుకొని తొలేళ్ల ఉత్సవాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సన్యాసమ్మ ఆలయం ఎదుట ధ్వజస్తంభం ఏర్పాటు చేశారు. తొలుత గ్రామ పురవీధుల్లో ఊరేగించగా, గ్రామస్తులు పూజలు చేశారు. మధ్యాహ్నం జిల్లా స్థాయి గుర్రపు పరుగు పోటీలు, సాయంత్రం వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, ఆలయ ధర్మకర్త వరదపురెడ్డి లలితానాయుడు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉమామహేశ్వరీ ఆటో యూనియన్ ఓనర్స్, డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటో స్టాండ్ వద్ద భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు.

చెరువు ఆక్రమణపై ఫిర్యాదు


తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నేతలు

గొలుగొండ: చీడికాడ నాగాపురం గ్రామానికి ఆనుకున్న ఘాట్ చెరువు ఆక్రమణలు తొలగించాలని స్థానిక తహసీల్దార్ ఆనందరావుకు సర్పంచ్ యలమంచిలి రఘురాం ఫిర్యాదు చేశారు. చెరువు ఆక్రమణలకు గురికావడం వల్ల ఆయకట్టు రైతులకు సాగునీరు అందలేదని వాపోయారు. కబ్జాదారులు చెరువు స్థలం అమ్మకాలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఎల్. లోవరాజు, గంట్ల బుజ్జిబాబు, వరహాలబాబు, వరహాలు పాల్గొన్నారు